రేపు మినీ జాబ్ మేళా

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 15 : ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో ఈ నెల 17న ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో మినీ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి కౌశిక్ వెంకట రమణ తెలిపారు. మంచిర్యాల జిల్లాలో ఫుసియన్ మైక్రో ఫైనాన్స్‌లో 44 పోస్టులు(నాలుగు బ్రాంచ్ మేనేజర్లు, 40 రిలేషన్‌షిప్ అధికారులు), శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో 25 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయన్నారు. 18 నుంచి 35 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులని తెలిపారు.

మిస్సింగ్ కేసు నమోదు

కన్నెపల్లి, ఫిబ్రవరి 15 : భీమిని మండలంలోని బిట్టూరుపల్లి గ్రామానికి చెందిన ఈటకారి బాపు అనే సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి అదృశ్యమైనట్లు భీమిని ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బాపు బుధవారం సాయంత్రం వ్యవసాయ పనుల కోసం వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అతని జాడ కోసం చుట్టు పక్కల, బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో బాపు కొడుకు వెంకటేశ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రేపు హెచ్ఆర్‌సీఐ సమావేశం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 15 : ఈ నెల 16న శుక్రవారం మంచిర్యాల శ్రీ షణ్ముక సాయి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్యాలయంలో జిల్లా హూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు రఘువీర్, ప్రధాన కార్యదర్శి కొట్టె శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర హెచ్ఆర్‌సీఐ అధ్యక్షుడు బేతి తిరుమల్‌రావు ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. మండల, పట్టణ హెచ్ఆర్‌సీఐ కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కేజీబీవీ తనిఖీ

తాండూర్, ఫిబ్రవరి 15 : మండల కేంద్రంలోని కేజీబీవీని తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడి మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. పాఠశాల ఎస్‌వో సుమన చైతన్య, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

ఘనంగా సేవాలాల్ జయంతి

కోటపల్లి : సర్వాయిపేటలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

కోటపల్లి, ఫిబవరి 15 : కోటపల్లి మండలం సర్వాయిపేటలో సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రతిష్ఠించిన సేవాలాల్‌కు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభాయాత్ర నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సంత్ సేవాలాల్ చూపిన బాటలో పయనించాలని పిలుపునిచ్చారు.

తాండూర్, ఫిబ్రవరి 15 : సేవా జ్యోతి అనాథ శరణాలయంలో శరణాలయం వ్యవస్థాపక అధ్యక్షురాలు గజ్జెల్లి శ్రీదేవి మల్లేశం సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సహా సేవా ప్రముఖ్ సర్వమాధవజిత్, శంకర్, శ్యాం, శ్రీలక్ష్మి, అన్నపూర్ణ, శరణాలయం మానసిక మతిస్థిమితం లేని మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

తాండూర్ : సేవాజ్యోతి అనాథ శరణాలయంలో సేవాలాల్ చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న నిర్వహకులు, విద్యార్థులు

ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

వేమనపల్లిలో ర్యాలీ తీస్తున్న ప్రత్యేకాధికారి, విద్యార్థులు

వేమనపల్లి, ఫిబ్రవరి 15 : ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా గురువారం మండలంలోని నీల్వాయిలో ప్రత్యేకాధికారి శ్రీపతి బాపురావు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ తీశారు. ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని, బట్ట సంచులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ కిషన్, పంచాయతీ కార్యదర్శి అశోక్, మల్టీ పర్పస్ వర్కర్ అనంతరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నస్పూర్ మున్సిపల్ కమిషనర్‌గా సతీశ్

కమిషనర్ సతీశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 15: నస్పూర్ మున్సిపాలిటీ కమిషనర్‌గా బదిలీపై వచ్చిన సతీశ్ గురువారం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కమిషనర్‌ను నాయకులు చిలుక సాయికృష్ణ, ఆకుల మహేందర్, ఆడపు రాజు, మహేశ్, రావుల శివ సన్మానించారు.

ఎక్సైజ్ సూపరింటెండెంట్ నందగోపాల్‌ను కలిసిన సీఐ గురువయ్య

ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా గురువయ్య

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 15 : మంచిర్యాల ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా జీ గురువయ్య గురు వారం బాధ్యతలు స్వీకరించారు. మంథనిలో విధులు నిర్వహించిన గురువయ్య బదిలీపై మంచిర్యాలకు వచ్చారు. అనంతరం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నందగోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గతంలో ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన నరేందర్ రెడ్డి బదిలీపై కాటారం ఎక్సైజ్‌స్టేషన్‌కు వెళ్లారు.

బెల్లంపల్లి ఏసీపీగా రవికుమార్

బాధ్యతలు స్వీకరిస్తున్న ఏసీపీ రవికుమార్

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 15: బెల్లంపల్లి ఏసీపీగా ఏ.రవికుమార్ బుధవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏసీపీగా పని చేసిన పంతాటి సదయ్య ఆసిఫాబాద్ డీఎస్పీగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఏసీపీ రవికుమార్ మాట్లాడుతూ బెల్లంపల్లి పోలీసు సబ్ డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. రవికుమార్‌ను సబ్‌డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

గ్రంథాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్

చెన్నూర్, ఫిబ్రవరి 15: చెన్నూర్ పట్టణంలోని గ్రంథాలయాన్ని అదనపు కలెక్టర్ రాహుల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని సమస్యలను పాఠకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సుశీల్ కుమార్, మైదం రవి, సతీశ్ అదనపు కలెక్టర్ రాహుల్‌ను కలిశారు. పోటీ పరీక్షల అభ్యర్థుల సౌకర్యార్థం గ్రంథాలయంలో సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్‌ను కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు అచ్చలాపూర్ జడ్పీ పాఠశాల విద్యార్థులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

తాండూర్, ఫిబ్రవరి 15 : మండలంలోని అచ్చలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని హర్షిత పాటల పోటీల్లో ఏడవ తరగతి విద్యార్థిని ఎస్నిత ఉపన్యాస పోటీల్లో ఈ నెల 7న జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో అచ్చలాపూర్ పాఠశాల నుంచి పాల్గొని మొదటి బహుమతి సాధించారు. ఈ విద్యార్థులు తాండూరు మండలం నుంచి సోమవారం జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్‌లో జరిగిన జిల్లా స్థాయి పాటల, ఉపన్యాస పోటీల్లో హర్షిత, ఏస్నిత పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి హర్షిత పాటల పోటీలో మొదటి బహుమతి, ఏస్నిత ఉపన్యాస పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. విద్యార్థినులతో పాటు గైడ్ టీచర్ ఎస్ శ్రీనివాస్ సార్, మ్యూజిక్ టీచర్ శ్రీనివాస్ సార్‌ను ప్రధానోపాధ్యాయుడు జయప్రకాశ్, ఉపాధ్యాయులు అభినందించారు.

వెల్గనూర్ జడ్పీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దండేపల్లి, ఫిబ్రవరి 15 : దండేపల్లి మండలంలోని వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన వైష్ణవి జిల్లా ఆంగ్ల భాషోపాధ్యాయ సంఘం(ఎల్టా)ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆంగ్ల ప్రతిభాపాటవ పోటీల్లో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఇదే పాఠశాలకు చెందిన అక్షయ బృందం ఆంగ్ల డ్రామా పోటీల్లో తృతీయ స్థానం సంపాదించారు. ప్రతిభ కనబర్చిన వీరిని గురువారం స్థానిక పాఠశాలలో హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటమల్లు, రమాబిందు అభినందించి పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌లు, ఎంపీడీవోకు సన్మానం

ఎంపీడీవోను సన్మానిస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ, మాజీ సర్పంచ్‌లు

హాజీపూర్, పిబ్రవరి 15 : ఐదేండ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌లు, బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో ఎంపిడీవో అబ్దుల్ హై ను హాజీపూర్ మండల అధ్యక్షురాలు మందపెల్లి స్వర్ణలత, వైస్ ఎంపీపీ బేతు రమాదేవి గురువారం పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో అబ్దుల్ హై సేవలను కొనియాడారు. కేసీఆర్ సర్కారు చేపట్టిన అన్ని పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన సర్పంచ్‌లను అభినందించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మందపెల్లి స్వర్ణలతా శ్రీనివాస్ ఆధ్వర్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మార్గం రజిత, ఎంపీవో శ్రీనివాస రెడ్డి, మండల పశు వైద్యురాలు సరిత, ఏపీవో మల్లయ్య, కార్యాలయ సూపరింటెండెంట్ బొడ్డు భాగ్యలక్ష్మి, మిషన్ భగీరథ ఏఈ గిరిజ, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు సన్మానం

చెన్నూర్ రూరల్, ఫిబ్రవరి 15: చెన్నూర్ ఎంపీడీవో కార్యాలయంలో చెన్నూర్ ఎంపీడీవో శ్రీనివాస్ ఆసిఫాబాద్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లుసన్మానించి జ్ఞాపికను అందజేశారు. నిర్మల్ నుంచి బదిలీ అయి చెన్నూర్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన మోహన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో అజ్మత్, మండలంలోని పంచాయతీ సెక్రటరీలు, మాజీ సర్పంచులు పలువురు పాల్గొన్నారు.

ఎస్ఐల బదిలీ

మందమర్రి, ఫిబ్రవరి 15: మల్టీజోన్ 1 పరిధిలో వివిధ పోలీస్‌స్టేషన్లలో పనిచేస్తున్న 14మంది ఎస్ఐలు బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం ఈస్ట్ జోన్ ఐజీ రవిగుప్తా బదిలీ ఉత్తర్వూలు జారీ చేశారు. మంచిర్యాల జిల్లాలో మందమర్రి ఎస్ఐ చంద్రకుమార్‌ను లక్షెట్టిపేటకు బదిలీ చేశారు. ఇక్కడ అదనపు ఎస్ఐగా పని చేస్తున్న శివనీతి రాజశేఖర్‌కు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ మందమర్రి ఎస్‌హెచ్ఓగా బదిలీ చేశారు. లక్షెట్టిపేట ఎస్ హెచ్‌వో ఎస్.లక్ష్మణ్ వీఆర్ రామగుండానికి బదిలీ చేశారు. వీఆర్ రామగుండంలో ఉన్న ఎస్ఐ గుండేటి రాజవర్ధన్ మంచిర్యాల టౌన్ ఎస్ఐ- 4గా బదిలీ చేశారు.

తాండూర్ ఎంపీడీవోగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

తాండూర్, ఫిబ్రవరి 15 : తాండూర్ మండల ఎంపీడీవోగా పీ శ్రీనివాస్ బుధవారం రాత్రి ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. తాండూర్ ఎంపీడీవోగా విధులు నిర్వహించిన వీ ప్రవీణ్‌కుమార్ కుమ్రంభీం జిల్లా సిర్పూర్ (యూ) మండలానికి ఎంపీడీవోగా బదిలీపై వెళ్లారు. తాండూర్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన పీ శ్రీనివాస్ రెబ్బన మండలం నుంచి బదిలీపై వచ్చారు.

భీమారం ఎంపీడీవో రాధ రాథోడ్

భీమారం, ఫిబ్రవరి 15 : భీమారం ఎంపీడీవోగా రాధ రాథోడ్ బాధ్యతలు గురువారం స్వీకరించారు. ఆమెను కార్యాలయ సిబ్బంది, అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో సతీశ్‌రెడ్డి, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి ఎంపీడీవోగా భూమయ్య

కోటపల్లి, ఫిబవరి 15 : కోటపల్లి ఎంపీడీవోగా ఆకుల భూమయ్య గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇన్నాళ్లు ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన భాస్కర్ ఇంద్రవెల్లికి బదిలీపై వెళ్లగా తాంసి ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న భూమయ్య కోటపల్లికి బదిలీపై వచ్చారు. ఎంపీడీవో భూమయ్యను ఎంపీపీ మంత్రి సురేఖ, సూపరింటెండెంట్ లక్ష్మయ్య, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు.

సామాజిక తనిఖీ సమావేశం

తాండూర్, ఫిబ్రవరి 15 : మండలంలోని తాండూర్, బోయపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాలలో జడ్పీటీసీ సాలిగామ బానయ్య, ఎంపీటీసీ సిరంగి శంకర్, బోయపల్లి ఎంపీటీసీ, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం 14వ విడుత ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. పనుల వివరాలను పరిశీలించారు. మూడు రోజుల పాటు బోయపల్లిలో కూలీలు చేసిన పనులను పరిశీలించి, గ్రామ సభ ద్వారా ప్రజలకు వివరిస్తున్నామని డీఆర్‌వోలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బోయపల్లి గ్రామపంచాయతీ అబ్జర్వర్, ఏఈవో ధనలక్ష్మి, ఏపీవో నందకుమార్, పంచాయతీ కార్యదర్శులు తపాస్‌కుమార్, రమేశ్, టీఏ లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్లు రాజేశ్వరి, ఇప్ప చందు, తనిఖీ బృందం సభ్యులు, ఈజీఎస్ సిబ్బంది, మేట్‌లు, కూలీలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

మానిటరింగ్ బృందాల తనిఖీ

దండేపల్లి, ఫిబ్రవరి 15 : మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం పదవతరగతి నిర్మాణాత్మక పరీక్షల అంతర్గత మూల్యాంకన మార్కుల వివరాలపై జిల్లా మానిటరింగ్ బృందాలు తనిఖీలు చేశారు. దండేపల్లి మండల కేంద్రంతో పాటు, తాళ్లపేట, గుడిరేవు, రెబ్బెన్‌పెల్లి, కొర్విచెల్మ పాఠశాలల్లో పదవతరగతి విద్యార్థులకు నిర్మాణాత్మక పరీక్షలలో వచ్చిన మార్కులు, ఆన్‌లైన్‌లో నమోదైన మార్కులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ బృంద సభ్యులు డీ చిన్నయ్య, బీ శంకర్‌గౌడ్, బీ రాజన్న, యూ రూపాచారి, ఎస్.కొండయ్య, నీలేశ్‌కచ్వాల్ మార్కుల రికార్డులను పరిశీలించారు.

రక్త నమూనాల సేకరణ

జన్నారం, ఫిబ్రవరి 15 : మండలంలోని పొనకల్ గ్రామంలో కార్మిక శాఖ సీఎస్‌సీ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షల కోసం ప్రజల నుంచి రక్త నమూనాలను సేకరించారు. రక్తం ద్వారా ఒక్కొక్కరికీ 30-40 రకాల పరీక్షలను చేయనున్నట్లు సీఎస్‌సీ హెల్త్ కేర్ మంచిర్యాల జిల్లా సమన్వయకర్త కొండాల్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ అధ్యక్షుడు మర్రిపల్లి శేఖర్, సభ్యులు అంజయ్య, రఫిక్, రవి, సురేశ్, రాజన్న, శ్రీనివాస్, సీఎస్‌సీ సిబ్బంది సుగుణ, దినేశ్, సుమలత పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

తాండూర్, ఫిబ్రవరి 15 : మండలంలోని అచ్చలాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.14 లక్షలతో సీసీ రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, జేఈ రాంచందర్, నాయకులు మురళీధర్ రావు, మాజీ సర్పంచ్ శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టాలి

- వ్యవసాయ శాఖ అధికారులకు కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, ఫిబ్రవరి 15 : జిల్లాలో నకిలీ విత్తనాలు అరికట్టేందుకు క్షేత్ర స్థాయిలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయాధికారులు, విస్తరణ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండల విస్తరణ అధికారులు వారి పరిధిలో ఉన్న భూకమతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ వ్యవసాయ రంగంలో రైతులకు తగిన మెళకువలు అందించడంలో బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. నకిలీ విత్తనాల నియంత్రణపై అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫర్టిలైజర్ షాపులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, స్టాక్ నిల్వలు, రిజిష్టర్లను తనిఖీ చేయాలన్నారు. పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. నిర్ణీత ధరకు మించి అధిక ధరలకు విక్రయించినా, రిజిష్టర్‌ల నిర్వహణ సక్రమంగా లేకపోయినా షాపులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం చేయడంతో కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి కల్పన, అధికారులు పాల్గొన్నారు.

ఈ-పాస్ మిషిన్ ద్వారా ఎరువులను విక్రయించాలి : డీఏవో

మన గ్రోమోర్ షాప్‌ను తనిఖీ చేస్తున్న డీఏవో సురేఖ

జన్నారం, ఫిబ్రవరి 15 : ఈ-పాస్ మిషన్ ద్వారానే రైతులకు ఎరువులను విక్రయించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఇ సురేఖ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని సత్యనారాయణ, మన గ్రోమోర్, చింతగూడ సింగిల్ విండో సొసైటీలో ఆమె తనిఖీలు చేసి మాట్లాడారు. ప్రతి ఫర్టిలైజర్ షాప్ యజమానులు తప్పనిసరిగా ఈ-పాస్ ద్వారా విక్రయాలు చేయాలని స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్‌లలో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఆమె వెంట ఏవో సంగీత, విస్తరణ అధికారి అక్రమూల్లా, దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

వైభవంగా భక్త మార్కండేయ శివాలయ వార్షికోత్సవం

పూజలు నిర్వహిస్తున్న వేద పండితులు, భక్తులు

తాండూర్, ఫిబ్రవరి 15 : మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ శివాలయం ద్వితీయ వార్షికోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చలాపూర్‌కు చెందిన వేద పండితులు ముద్దు ధీరజ్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎలుక రాంచందర్, ఉపాధ్యక్షులు మద్ది బోయిన గోపాల్, పెర్క రాజన్న, కోశాధికారి వావిలాల రమేశ్, ముఖ్య సలహాదారుడు సురభి ఆగమరావు, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్ ఏడీఏ, ఏవో సస్పెండ్

నమస్తే ఎఫెక్ట్

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 15 : చెన్నూర్ వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలో 'నమస్తే తెలంగాణ' ప్రచురించిన కథనాలకు విచారణ జరిపిన ఉన్నతాధికారులు చెన్నూర్ ఏడీఏ బాపుతో పాటు చెన్నూర్ ఏవో కవితను సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. చెన్నూర్ వ్యవసాయ డివిజన్‌లో జరుగుతున్న అవకతవకలపై 'నమస్తే తెలంగాణ' వరుస కథనాలపై వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. విచారణ ఆధారంగా గురువారం ఇద్దరు అధికారులను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

సింగరేణి

కార్మికుడి కుటుంబానికి బీమా అందజేత

బీమా చెక్కును అందిస్తున్న రీజినల్ మేనేజర్ సంజీబ్ కుమార్ సాహూ

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 15 : శ్రీరాంపూర్ ఆర్కే -7గనిలో పనిచేసి ప్రమాదంలో మృతి చెందిన కొట్టె ప్రభాకర్ భార్య కవితకు ఎస్‌బీఐ ప్రమాద బీమా పథకం కింద రూ.20.10 లక్షల చెక్కు అందించినట్లు ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ సంజీబ్ కుమార్ సాహూ తెలిపారు. కొట్టె ప్రభాకర్ కార్మికుడు తమ బ్యాంకులో వేతన ఖాతా కల్గి, ఏడాదికి రూ.1000 ప్రమాద బీమా చెల్లించారని చెప్పారు. ప్రమాదంలో అతను మృతి చెందగా కుటుంబానికి బీమా పరిహారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్‌బీఐ మేనేజర్ అన్వర్‌ల్ హక్, ఆర్కే 7గని వెల్ఫేర్ ఆఫీసర్ శాంతన్, ఫీల్డ్ ఆఫీసర్ పులిపాక నవీన్, వార్డు కౌన్సిలర్ పూదరి కుమార్, క్లర్క్ శంకర్ పాల్గొన్నారు.

రేపు ఆయుర్వేద వైద్య శిబిరం

మందమర్రి, ఫిబ్రవరి 15: ఈ నెల 17న మందమర్రి పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో మాతా రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద హైదరాబాద్ డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో సింగరేణి యాజమాన్యం తెలిపింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్న ఈ శిబిరాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమ్మెలో వద్దు..నిరసనలు చేపట్టాలి

- ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు శంకర్‌రావు

సమ్మెలో కార్మికులు పాల్గొనద్దని ప్రచారం చేస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 15 : ఈ నెల 16న దేశ వ్యాప్తంగా జరిగే గ్రామీణ భారత్ బంద్, సమ్మెలో ఐఎన్‌టీయూసీ పాల్గొనడం లేదని, నిరసన కార్యక్రమాలు మాత్రమే చేపడుతామని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) ఉపాధ్యక్షుడు జే శంకర్‌రావు పేర్కొన్నారు. గురువారం శ్రీరాంపూర్ ఆర్కే న్యూటెక్ గనిపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్రం సింగరేణికి గనులు అప్పగించేందుకు హామీ ఇచ్చిందని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గనుల వేలంలో పాల్గొననున్నట్లు తెలిపారు. సీఎండీ బలరాం సంస్థ ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమ్మెకు కార్మికులు దూరంగా ఉండాలని ఇచ్చిన పిలు